# మూటో అందం

గోటేటి లలితాశేఖర్

కథలు

గోటేటి లలితాశేఖర్

కథలు

# మూడో అందం

చినుకు ప్రచురణలు
విజయవాడ

**MOODO ANDAM**
(Collection of Stories)

by **GOTETI LALITHA SEKHAR**

**Short Stories**
Copyright © writer
All rights reserved

| | | |
|---|---|---|
| **First Edition** | : | February, 2010 |
| **Copies** | : | 500 |
| **Cover Design** | : | Artist Ramu |
| **Type Setting** | : | Chinuku Graphics |
| **Printed at** | : | S.V.R. Offset Printers, Vijayawada |
| **Publisher** | : | **CHINUKU** Publications<br>Datta's Nayabazar, Opp : Raj Yuvaraj Theatres<br>Gandhinagar, Vijayawada - 520 003<br>Cell : 98481 32208, 0866 - 6640595 |
| **For Copies** | : | **Smt. Goteti Lalitha Sekhar,**<br>5-87-40, Nayar Hotel Centre,<br>Lakshmipuram, Main Road,<br>Guntur - 7<br>Mobile : 93947 93921<br>**At Chinuku Office**<br><br>**All Branches of Visaalandra,**<br>**Prajasakthi Book Houses**<br>**Navodaya, Disha Book Shops, Hyderabad** |
| **Price** | : | Rs. **90 /-** |

# ఈ సంపుటిలో .......


పుట

1. **మూడో అందం**
(మార్చి, 2004 'సెల్యూట్ ది గ్రేట్' మాసపత్రిక) ....................................... 17

2. **పారిజాతం - పందికొక్కు**
(జూలై, 1999 'ఆంధ్రజ్యోతి' వారపత్రిక) ....................................................30

3. **నేర్పు**
(ఫిబ్రవరి, 2009 'స్వాతి' సపరివార పత్రిక) ............................................39

4. **మార్గదర్శి**
(మే, 1999 'ఆంధ్రజ్యోతి' సచిత్రవార పత్రిక)........................................ 46

5. **అందరూ మహానుభావులే**
(జనవరి 2009 'మూసీ' మాసపత్రిక) ..........................................................56

6. **ప్రేమవైద్యం**
(ఫిబ్రవరి 2005 'స్వాతి' సపరివార పత్రిక)............................................. 64

7. **అహం**
(1995 'యువ' దీపావళి ప్రత్యేక సంచిక) ................................................. 71

8. **చెత్తకుండీ**
(అక్టోబరు 1999 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వారపత్రిక) ..................................79

9. **ఆమె నీకూ తెలుసు**
(అక్టోబరు 9, 1999 'చెలిమి' మాసపత్రిక)...............................................85

10. **మాయ**
(జూన్ 1994 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక ఆదివారం అనుబంధం).................90

**11. పిట్ట కథ**

*(అక్టోబర్ 1999 'ఆంధ్రప్రభ అనుబంధం - ఫ్యామిలీ ఫ్రెండ్') .................. 99*

**12. మిగిలినదెంత?**

*(ఫిబ్రవరి 2002 'ప్రియదత్త' సకుటుంబ సచిత్ర వారపత్రిక) .................. 101*

**13. అసలు సంగతి**

*(మే 2000 'ఆంధ్రభూమి' సచిత్ర మాసపత్రిక) ...................................... 106*

**14. ఇది... అదికాదు**

*(15 మే, 2009 'ఆకాశవాణి' విజయవాడ కేంద్రం) .................................. 111*

**15. కుక్కపాట్లు**

*(ఏప్రిల్ 2004 'స్వాతి' సపరివారపత్రిక)................................................. 118*

**16. జాజిపూలు**

*(జనవరి 2009 'మూసీ' మాసపత్రిక) ..................................................... 129*

**17. అ.దు.అ.చింతామణి**

*(మే 2000 'ఆంధ్రజ్యోతి' సచిత్ర వారపత్రిక) .......................................... 137*

# నా వందనాలు

**అం**దరితో కలిసిమెలిసి హాయిగా ఆడుకోనిచ్చి, ఆంక్షలు లేని అందమైన బాల్యాన్నిచ్చిన అమ్మ, నాన్నగార్కి నా ప్రప్రథమ వందనం.

ఒక జీవితాన్ని సారవంతంగా, సౌందర్యభరితంగా సునాయాసంగా జీవించడానికి కావలసినంత ప్రేమనిచ్చి, ఆలోచన అంటే ఒక తాత్త్వికదృష్టి అని, ప్రేమంటే కరుణ అనీ నా పసిమనసు బీజాలు నాటిన అపురూపమైన మా తాతయ్య, అమ్మమ్మలు కీ.శే. గోటేటి సూర్యనారాయణమూర్తిగారు, శ్రీమతి సుబ్బలక్ష్మిలకు సదా నా వందనాలు.

జీవించడమంటే ఒక బాధ్యతను స్వీకరించడమని, కర్తవ్యపాలన అని, క్రమశిక్షణ, కమిట్‌మెంటును నాలో ఊపిరిగా అనువంశీకంగా, ఆస్తిగా ఇచ్చిన కీ.శే. మా తాతగారు, బామ్మగారు శ్రీ భోగరాజు వెంకటకృష్ణారావుగారు, శ్రీమతి సుబ్బలక్ష్మిలకు నా వినయపూర్వక వందనాలు.

"Marriage is a life time caring and sharing" అన్న వాక్యాన్ని అర్థవంతం చేసి, నన్ను ప్రోత్సహించి కృష్ణమూర్తిని, విటిన్‌స్టీన్‌ను నాకు బోధపరిచిన శ్రీ రాజశేఖర్ గార్కి నా కృతజ్ఞతాభివందనాలు.

“నను తల్లిగా నిండు చేసిన నా బంగారు తండ్రులు చి॥ చైతన్య, చి॥ ఆదిత్యలకు, కానుకగా లభించిన నా ఆడపిల్లలు చి॥ సౌజన్య, చి॥ ప్రియాంకలు ఇంకా ఈ పుస్తక ప్రచురణకు ప్రోత్సహించిన నా స్నేహితులు.... ఆత్మీయులు... బుర్రలో చాలా వుంది కాగితం మీద పెట్టరేం?'' అని ఆత్మీయంగా సతాయించి కథలు రాయించే శ్రీ పెనుమాక నాగేశ్వర్రావు గారికి నా కృతజ్ఞతలు.

ఉత్తమ ఉపాధ్యాయులు, రాయని రచయిత శ్రీ కొత్తపల్లి నాగేశ్వరరావు గారికి నా కృతజ్ఞతలు.

స్త్రీలను గౌరవించి, ప్రోత్సహించే మా చిన్నమామయ్య డాక్టర్ గోటేటి సుబ్బారావు గారికి, నా ప్రతీ ఆలోచనకు, భావుకతకూ శ్రోత అయిన మా పిన్ని శ్రీమతి రేణుకాదేవికి నా కృతజ్ఞతలు.

అడగ్గానే ముందుమాట రాసిచ్చిన సద్విమర్శకులు, వినయశీలురు శ్రీ రెంటాల వెంకటేశ్వర్రావుగారికి అందరి మనిషి, ఔచిత్యమెరిగిన శ్రీ పెనుగొండ లక్ష్మీనారాయణ గారికి నా కృతజ్ఞతాభివందనాలు.

టైమ్ లేదు అనేవారికి ఒకపూట అన్నం మానేసైనా మంచి పుస్తకం చదవాలి అని ఘాటుగా చెప్పిన ప్రసిద్ధ రచయిత కీర్తిశేషులు పరుచూరి రాజారామ్ గారిని నేనీ సందర్భంగా స్మరించుకోవాలి.

నా అక్షరాలను అందంగా గ్రంథస్థం చేసిన "చినుకు" పబ్లికేషన్స్ శ్రీ నండూరి రాజగోపాల్ గారికి, శ్రీ రాము గారికి, డిటిపి చేసిన శ్రీమతి రాజ్యలక్ష్మి గారికి నా కృతజ్ఞతలు.

నా కథలను ప్రచురించిన వివిధ పత్రికలవారికి నా కృతజ్ఞతలు.

ఇల్లు కట్టడం, పిల్లల్ని కనడం, సెటిల్ అవ్వడం మనుషులకి ఇవెంతో విలువైనవి? ఇంతకంటే విలువలు లేవా జీవితంలో? అనుభూతి, ఆత్మోన్నతి, కరుణ, పరోపకారం, మనిషిని మానసికంగా వికసింపజేసే లేదా, తరింపజేసే వాటి గురించి మనుషులెందుకు మాట్లాడుకోరు?

# మూడో అందం

మాఘమాసపు గాలులు చిరుచలిని, నులి వెచ్చతనాన్ని మిళాయించుకుని ఆహ్లాదంగా వీస్తున్నాయి. ఆఫీస్‌బోయ్ సాయంత్రం ఆరుకాగానే ఎ.సి.ఆఫ్ చేసి కిటికీలు బాల్కనీ డోర్ తెరచి వుంచుతాడు. కాసేపలా బయట నిలబడి నగరపు సంధ్య వెలుగులను అలా ఎత్తైన నా ఆఫీసు బిల్డింగ్ మీంచి గమనిస్తూ వుండటం నాకిష్టం. స్కూటర్‌పైనా, కార్లలోనూ వెళ్ళే అందమైన జంటల్ని, పూలతో, పళ్ళతో నిండిన మార్కెట్‌ను గమనిస్తూ అత్యంత సుందరమైన దృశ్యం కోసం పైన ఆకాశంలోనో లేక క్రింద నేలమీదనో వెదకటం నా దినచర్యలో ఒక భాగం.

నాకు అందమన్నా, అందంగా వున్నవాళ్ళన్నా పిచ్చి ఇష్టం. కాస్త పోష్‌గా కళాత్మకంగా చెప్పాలంటే ఈస్థటిక్ సెన్సు నాకు కాస్త ఎక్కువ. ఏదో అందాన్ని పట్టుకోలేకపోతే ఆ రోజు రోజు కాదు నాకు.

నాకు పదేళ్ళ వయసు వచ్చేనాటికే అందాన్ని గుర్తించటం నేర్చుకుంది నా మనసు. అమ్మ నగలు పెట్టుకుని పేరంటానికి వెళ్ళినా, కాళ్ళకు పసుపు రాసుకుని పూజ చేసుకుంటున్నా, ఉదయం నిద్రలేవగానే కాకిపిల్ల నోటిలా ఎర్రగా తెరుచుకుంటున్న మందార మొగ్గలు. స్కూలు ఆవరణలో పచ్చికపై మంచు, సర్వాలంకార భూషితురాలైన గుడిలోని అమ్మవారు - ఇలా ఏదో ఒక అందమైన దృశ్యం నాలోని

సౌందర్య పిపాసను పెంచుతూ వచ్చింది. ఇలా నా కంటి పాపలకు అతుక్కున్న ఆ సౌందర్యపు తునకలు, మస్తిష్కంలోకి పోయి, హృదయంలో నిక్షిప్తించబడి, అక్కడి నుంచి రక్తంగా నా శరీరాన్నంతా నింపేశాయనుకుంటాను.

ఇంత అందం పిచ్చివున్న నన్ను దేవుడు అందగత్తెగ పుట్టించనందుకు చాలా బాధపడిపోయేదాన్ని. నాతో చదువుకుంటుండే పార్వతి అంటే నాకమితమైన ఇష్టం ఏర్పడ్డానికి ఆమె అందమే. ఎంతో కుతూహలంగా ఆమె కదలికలను గమనించేదాన్ని. ఆ గులాబీరంగు పెదవి విరుపులు, పరికిణీ ఓణీలో గొల్లభామ లాంటి నడక...

నేనూ, పార్వతి, కజిన్ కృష్ణ ముగ్గురం చిన్నతనం నుండి ఇంటరు వరకు ఒకే వూళ్ళో చదువుకున్నాం. కృష్ణకు నా తెలివన్నా, చురుకుదనమన్నా ఇష్టం వున్నట్టు మాట్లాడేవాడు. లెక్కల్లో క్లాసు ఫస్ట్ ఉండటం, అబ్బాయిల కంటే వేగంగా సైకిలు తొక్కడం చూసి అభినందించేవాడు.

అయితే నాలోనూ ఏదో గుర్తింపబడే అందం వుంది అనే భావనతో కృష్ణ నాకు సంతోషాన్ని కలిగించాడు. కృష్ణ అంటే నాకిష్టం ఏర్పడిపోయింది. తరచు పార్వతి ఇంట్లో కృష్ణను కలవడానికి వెళ్ళేదాన్ని. నేను, కృష్ణ ఎన్నో విషయాలు చర్చించుకునేవాళ్ళం. దేవుడు, మతం, మనిషి, పోలిటిక్స్ ఇవన్నీ మా చర్చలో అంశాలే. కృష్ణ మంచి చదువరి. మాకెవరికీ తెలియని క్రొత్త విషయాలు కృష్ణ చెప్తుంటే వినడం ఎంతో బావుండేది.

“కల్పనా! నీ ఆలోచనలు, భావాలు ఎంతో బాగుంటాయి. నీది చాలా సునిశితదృష్టి” అని మధ్యలో నన్ను మెచ్చుకుంటుండేవాడు. మేం ఇలా కబుర్లలో పడ్డపుడు పార్వతి పూలు మాలకడుతూనో, గిన్నెలు సర్దుతూనో, మొక్కలకు నీళ్ళు పోస్తూనో కాలం గడిపేది. “ఏం మాట్లాడుకుంటారో బాబూ! నాకు ఒక్క ముక్క కూడా అర్థం కాదు” అని సాగదీసేది.

పార్వతి కదలికలను కృష్ణ క్యూరియస్‌గా గమనించటం నాలో అసూయని రేకెత్తించింది. ఈ కొత్త అనుభవం నాకాశ్చర్యాన్నిచ్చింది. అతి సామాన్యమైన ఇంటి నించి వచ్చిన నాకు సంపద ఇచ్చే సుఖాలు, భోగాలూ ఆకర్షించలేకపోయాయి. అసూయను కలిగించలేకపోయాయి. కానీ కృష్ణ ఎటెన్షన్‌ను పార్వతి లాక్కోగలగటం

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/kbook.php?id=206